నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 11 మార్చి 2023

కమిటీ హాలుకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయా సంఘాలకు నూతన భవనాలు నిర్మించాలని నిర్ణయించడంతో ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో సుమారు 63 కమిటీ హాల్లకు పది లక్షలు చొప్పున మంజూరైనట్టు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో పది లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే సురేందర్ కృషితో ఈ కమిటీ హాల్ మంజూరైనట్టు మున్సిపాలిటీ పరిధిలో అన్ని నిర్మిస్తున్నట్టు చైర్మన్ తెలిపారు. ఎస్సీ కమిటీ హాల్ శంకుస్థాపన చేసిన సందర్భంగా ఎస్సీ సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వహాబ్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రామప్ప, నాయకులు శ్రవణ్ కుమార్ రాజు, సాయిలు, సుదర్శన్, శేఖర్, సంజీవులు, జగన్ గౌడ్ కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో శుక్రవారం ఆర్టీసీ కార్గోను ఆర్టీసీ కార్గో మేనేజర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్గోను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు మధ్యలో ఏర్పాటు చేసిన కార్గో పాయింట్ అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్గో పాయింట్ నిర్వాహకుడు గంగాధర్, సింగిల్‌విండో చైర్మన్‌లు కమలకర్‌రావు, సదాశివరెడ్డి, సీఈ. దేవేందర్, రీజినల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ యస్.యస్.గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాలు సిద్ధం

- కామారెడ్డి జిల్లాలో 38 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- కామారెడ్డి కలెక్టర్ జితేష్ వి పాటిల్
- నిజామాబాద్ జిల్లాలో 54 పరీక్ష కేంద్రాలు
- నిజామాబాద్ డీఐఈవో రఘురాజ్
- ఇంటర్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్/నిజామాబాద్‌సిటీ

కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల కోసం 38 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో శుక్రవారం ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతి ఇవ్వబోరని చెప్పారు. ఇంటర్ పరీక్షల కోసం ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, పరీక్షల విభాగం అధికారులు అబ్జల్ ఖాన్, నిజాం పాల్గొన్నారు.



కామారెడ్డిటౌన్ : మాట్లాడుతున్న కలెక్టర్

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి : డీఐఈఓ

నిజామాబాద్ సిటీ : నియమనిబంధనలు పాటిస్తూ, చాకచక్యంగా, పకడ్బందీగా పరీక్షలను నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి (డీఐఈఓ) రఘురాజ్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఖిల్లా)లో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంటల్ అధికారుల శిక్షణ సమావేశం నిర్వహించారు. 2023 మార్చి 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సన్నాహక శిక్షణ సమావేశంలో డీఐఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో 54 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అన్ని సెంటర్లకు చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కమిషనర్ బోర్డు ఆదేశాల మేరకు పరీక్షల నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, నియమ నిబంధనల మేరకు పనిచేయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందు, పరీక్షలు జరుగుతున్నప్పుడు, పరీక్షలు పూర్తయిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్క పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ప్రశ్నపత్రాలను విప్పే సమయంలో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ముందు విప్పాలని ఆదేశించారు. అలాగే ప్రతి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు మార్చి 15 నుంచి జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎండాకాలం ఉన్నందున ప్రతి పరీక్షా కేంద్రంలో మంచినీటి వసతి, మరుగుదొడ్లు మూత్రశాలలు నీటి వ్యవస్థ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఉన్నతాధికారులతో మాట్లాడమని, ఆన్లైన్‌లోనే గైర్హాజరు జాబితా పంపాల్సి ఉంటుందని వివరించారు. విద్యార్థులకు ఉదయం 9 గంటలలోపు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, ఏ సమస్య అయినా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గాలను చూపిస్తామని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా వారికి పరీక్షల సమయానికి బస్సులను ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడమని, పరీక్షా కేంద్రంలో వైద్య సహాయం నిమిత్తం వైద్యాధికారులకు తెలిపినట్టు వివరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పరీక్ష ప్రశ్నాపత్రాలను రెండు రోజుల్లో అన్ని పోలీస్ స్టేషన్లకు కస్టోడియన్ ఆధ్వర్యంలో భద్రపరుస్తామని అన్నారు. జిల్లా రెవెన్యూ, పోలీస్ విభాగము, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, వైద్య తదితర శాఖలన్నింటితో సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థినిఎలాంటి మానసిక ఒత్తిళ్లను గురికాకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, జిల్లాలో మొత్తం 35,017 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 17,503, రెండవ సంవత్సరం విద్యార్థులు 17,514 మంది హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, చిన్నయ్య, కనకమహాలక్ష్మి మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారుల విధులను వివరించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ నుంచి తీసుకెళ్లేటప్పుడు ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని, జవాబు పత్రాలు బండిలను పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేయడానికి పోలీస్ ఎస్కార్ట్‌తో స్వయంగా వెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్య ఎదురు కాకుండా అన్ని రూట్లలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు హైపవర్ రజియుద్దిన్ కమిటీ బృందం తనిఖీలు నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో బల్క్ అధికారి చిరంజీవి, హై పవర్ కమిటీ రాజీవుద్దీన్ మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలను జాగ్రత్తలను వివరించారు. సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ, మోడల్ స్కూల్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న డీఐఈవో

సీపీఐ(ఎం) జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి ఎస్.వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 17 నుంచి మార్చి 29 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే జన చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎస్.వెంకట్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కార్యాయలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ యాత్రలను ఆల్ ఇండియా నాయకత్వం ప్రారంభిస్తున్నదని, మార్చి 17వ తేదీన సీపీఐ(ఎం) ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వరంగల్‌లో ప్రారంభిస్తారని, ఆ తర్వాత మూడు యాత్రలుగా రాష్ట్రవ్యాప్తంగా బస్సుజాత ఉంటుందని దీనిలో భాగంగానే 24వ తేదీన నిజామాబాదులో ప్రారంభమయ్యే బస్సు యాత్రను మాజీ ఎంపీ కామ్రేడ్ విజయ్ రాఘవన్ యాత్ర ప్రారంభిస్తారని, ఈ యాత్ర కామారెడ్డి జిల్లా కేంద్రానికి మార్చి 24వ తేదీన వస్తుందని తెలిపారు. కావున కామారెడ్డి జిల్లా కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందని ఈ సభకు జిల్లాలోని పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, యువకులు, మహిళలు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల మేధావులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీ పాలనలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కేవలం పది మంది కార్పొరేట్ కంపెనీల కోసం వారి లాభాల కోసం దేశ ప్రజలను తాకట్టుపెట్టే పని మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. పేదవాడు మరింత పేదవాడిగా మార్చడానికి ఉన్నవాడిని మరింత ధనవంతుడిగా చేయడానికి చట్టాలు చేస్తున్నారు తప్ప పేదవాడి లాభాల కోసం చేయడం లేదని విమర్శించారు. నల్ల డబ్బు తెస్తానని ఎనిమిది సంవత్సరాల క్రితం ఇచ్చిన మాట ఇప్పటివరకు ఎంతోమంది నల్ల డబ్బులు ఎత్తుకొని విదేశాలకు పారిపోయారని తెలిపారు. పేద ప్రజలపై భారాలు మోపి ఉన్నవాడికి దోచిపెట్టడమే కేంద్ర ప్రభుత్వం విధానమని ఈ విధానాలను తిప్పి కొట్టాలని దీనికై సీపీఐ(ఎం) చేపట్టే జన చైతన్య యాత్రలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ కోర్ సభ్యులు మోతిరాం నాయక్, రవీందర్, సురేష్ గోండ, నాయకులు అజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఎస్.వెంకట్‌గౌడ్

ఉపాధిహామీ పని దినాలు పెంచాలి

- మనుస్మృతి అమలుకు బీజేపీ కుట్రలు
- ఎమ్మెల్సీ కవిత దీక్షకు ఐద్వా మద్దతు
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-బోధన్

ఉపాధి హామీలో సంవత్సరానికి 200 పనిదినాలు కల్పించి, ప్రతి రోజు రూ.600 వేతనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఉర్దూఘర్‌లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.

వివరాలు మెయిన్‌లో..

పోలీసుల పేరుతో మోసం

- రూ.20వేలు టోకరా

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పోలీస్ అని చెప్పి రూ.20వేలు టోకరా వేసిన ఘటన ఎల్లారెడ్డిలో చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 28న కరీంనగర్ జిల్లా రామడుగుకు చెందిన ఓ వ్యక్తి హైదరాబాదులోని కూకట్‌పల్లిలో ఓ పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి అక్కడ పనిచేసే వ్యక్తి వెంగల్‌ను 'నగదు క్యాష్ కావాలి. మీకు గూగుల్ పే లేదా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తా'నని చెప్పి వెంగల్ వద్ద రూ.20వేలు డబ్బులు తీసుకున్నాడు. అనంతరం నగదు డబ్బులు తీసుకున్న వ్యక్తి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన ఓ వ్యాపారికి ఫోన్ చేసి 'నేను ఎల్లారెడ్డి ఏఎస్ఐ అశోక్ మాట్లాడుతున్నా.. ఒక నంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా రూ.20వేలు పంపించు.. నీకు మా కానిస్టేబుల్ ద్వారా డబ్బులు పంపిస్తా'నని చెప్పాడు. ఆ వ్యాపారి వద్ద రూ.20వేల డబ్బులు ఫోన్ పేలో లేవనీ, ఆన్లైన్ సెంటర్ నిర్వహించే నిర్వాహకుడు కార్తీక్ పంపమని, వ్యాపారి చెప్పడంతో నిజమే ఏఎస్ఐ అశోక్ అనుకుని, అశోక్ పంపిన ఫోన్ నెంబర్‌కు ఎల్లారెడ్డికి చెందిన కార్తిక్ అనే వ్యక్తి రూ.20వేలు పంపాడు. డబ్బులు కావాలని కార్తీక్ పోలీసుస్టేషన్‌కు కూడా వెళ్లి అడగగా ఏఎస్ఐ అశోక్ అనే వ్యక్తి ఎల్లారెడ్డిలో లేరని, రాంగ్ నెంబర్‌కు డబ్బులు పంపించారని తెలియడంతో మోసపోయిన వ్యక్తి ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డబ్బులు పంపిన నెంబర్‌కు ఫోన్ చేయగా హైదరాబాదులోని కూకట్‌పల్లి పెట్రోల్ బంక్‌లో పనిచేసే వెంగల్ అనే వ్యక్తికి ఎల్లారెడ్డి ఎస్ఐ ఫోన్ చేసి సమాచారం వివరాలు అడగడంతో ఒక వ్యక్తి వచ్చి తమ వద్ద నగదు తీసుకెళ్లారని ఫోన్ పే చేస్తే మాత్రమే నేను తీసుకున్నానని వెంగల్ అనే వ్యక్తి పోలీసులకు తెలిపారు. కాగా మోసపోయిన వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఎంపికలో అభ్యంతరాలుంటే తెలపాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్ల ఎంపికలో అభ్యంతరాలుంటే తెలపాలని తహశీల్దార్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. డబుల్ ఇండ్ల కోసం మొత్తం 1456 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 534 మంది లబ్దిదారులను ఎంపిక చేశామని, మిగతా వారు ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలని సూచించారు.

సహకార సంఘ పాలకవర్గ సమావేశం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డి నందు పాలకవర్గ సమావేశాన్ని సంఘం అధ్యక్షులు ఎగుల నర్సింలు అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల జమ ఖర్చులు, దీర్ఘకాళిక కొత్త రుణాలు మంజూరు చేయాలని, పంట రుణమాఫీ ఒకేసారి ఇవ్వాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు మర్రి సూర్య ప్రకాష్, పార్థే నారాయణ, పొలయ్య, ఎంగల బాలరాజు, లంబాడి లక్ష్మణ్, చెన్నంగారి సుఖేందర్‌రెడ్డి, నర్ల నర్సింలు, సీఈఓ విశ్వనాథం, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కన్నపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించినట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే జాజాల సురేందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సర్పంచ్ గోవింద్ నాయక్, ఎంపీటీసీ వెంకటి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెంకటి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నిజ్జన లక్ష్మయ్య, వార్డు సభ్యుడు భూమయ్య, గోపాల్, సంగమేశ్వర్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

అధిష్ఠానం ఆదేశిస్తే కామారెడ్డి నుంచి పోటీ చేస్తా

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజరుద్దీన్
- లింగంపేట్‌లో భారీ ర్యాలీ
- కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-లింగంపేట్

అధిష్ఠానం ఆదేశిస్తే కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మమ్మద్ హజారుద్దీన్ అన్నారు. శుక్రవారం నల్లమడుగు చౌరస్తా నుంచి రవిగౌడ్ పెట్రోల్ బంక్ వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పెట్రోల్ బంక్ సమీపంలో ఏర్పాటుచేసిన సభలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కామారెడ్డి నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పోటీ చేసి తీరుతానన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రజల్లో నేటికీ కాంగ్రెస్ పార్టీపై ఆదరణ తగ్గలేదన్నారు. రాష్ట్ర ఐటీ సెల్ చైర్మన్ చేస్తున్న కార్యక్రమాలు కార్యకర్తలకు వివరించారు. ఐలాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మమ్మద్ హజారుద్దీన్‌కు గొర్రె పిల్లను యాదవులు బహుకరించారు.

లింగంపేట్ కాంగ్రెస్ గడ్డ.. : మదన్ మోహన్

లింగంపేట్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ చైర్మన్ మదన్ మోహన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 500 రూపాయలకే సిలిండర్‌ను మహిళలకు అందిస్తామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కార్యకర్తలను బెదిరించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక..

లింగంపేట్ మండలంలోని ఆయా పార్టీలకు చెందిన నాయకులు శుక్రవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ మమ్మద్ అజారుద్దీన్, రాష్ట్ర ఐటీ సెల్ చైర్మన్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నల్లమడుగు షరీఫ్, మంద ప్రసాద్, సాయిరాం యాదవ్, సిద్ధూ ప్రసాద్ గౌడ్, రాషద్, బాలరాజ్ గౌడ్, శివయ్య, మంగలి బాలకిషన్, రాజు, ప్రసాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజరుద్దీన్

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కాయకల్ప బృందం పర్యటన



ఆస్పత్రి వద్ద కాయకల్ప బృందం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప ఎక్స్‌టర్నల్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్.రాజేష్ (టీమ్ లీడర్ నల్గొండ), డాక్టర్.రమ్య (వికారాబాద్), శైలజ (ప్రాజెక్ట్ ఆఫీసర్ షేర్ ఇండియా) విచ్చేసి ఆసుపత్రిని తనిఖీ చేసి, అన్ని విభాగాలను పరిశీలించి ఆసుపత్రిలోని సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసూతి వివరాలు, ఇతర విభాగాలలో సేవలు, జనరల్ సేవలు అన్ని తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు, అలాగే ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి చెందారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్.శ్రావణ్ కుమార్, డాక్టర్.నిషత్ బుతుల్, లక్ష్మణ్, ఎస్‌పి హెడ్ సిస్టర్లు రేణుకా దేవి, విజ్జులత ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్య గ్రామలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పంచాయతీలదే

- డీఎల్పీఓ శ్రీనివాస్

నవతెలంగాణ-పిట్లం

సంపూర్ణ పారిశుధ్య (ఓడీఎఫ్ ప్లేస్) గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పంచాయతీలదేనని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్, పంచాయతీ సెక్రటరి, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో డ్రైనేజీ సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి మురుగునీరు లేకుండా చర్యలు చేపట్టాలని, గల్లీ, రోడ్లలో ఎలాంటి చెత్తచెదారం, రోడ్లపై పశువులు కట్టివేయడం, రోడ్లను ధ్వంసం చేయడం, అపరిశుభ్రత నెలకొన్న రోడ్లను పరిశీలించి తగు చర్యలు చేపట్టి సంపూర్ణ పారిశుధ్య ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మిషన్ యస్‌డీఎఫ్ అధికారులు నారాయణ, మధు, ఎంపీఓ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- తహసీల్దార్ రవికాంత్

నవతెలంగాణ-బిచ్కుంద

మండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తహసీల్దార్ కార్యాలయంలో తెలియపరచాలని తహసీల్దార్ రవికాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మండలంలోని వీఆర్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రైతుల సమస్యలు, భూ వివాదాలు తదితర సమస్యలను అలసత్వం వహించకుండా తన దృష్టికి తీసుకురావాలని తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ గ్రామాల్లో 24 గంటలు అందుబాటులో ఉండాలని వీఆర్ఏలకు సూచించారు. ఎవరైనా అనుమతులు లేకుండా మొరం, ఇసుక రవాణా చేస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్ఏల విధులకు ఎవరైనా ఆటకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల వారీగా వీఆర్ఏల సమస్యలను తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిబాబా, సీనియర్ అసిస్టెంట్ శీతల్, వీఆర్ఏలు ఉన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్

పంటల సాగులో మెళకువలు పాటించాలి

- వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న

నవతెలంగాణ-గాంధారి

పంటల సాగులో మెళకువలు పాటించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న అన్నారు. శుక్రవారం మండలంలోని నేరల్ గ్రామంలో రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రైతులకు వివిధ పంటల సాగు పై మెళుకువలు, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. అదే విధంగా చద్మల్ గ్రామ పరిధిలోని పంట పొలాలను పరిశీలించారు. రైతులు యూరియా, పొటాష్ వాడకంపై అవగాహన కల్పించారు. పోటాష్ వాడితే గింజ నాణ్యత మెరుగవుతుందని, అదే విధంగా తెగులు తట్టుకునే శక్తి పెరుగుతుందని తెలిపారు. మొక్కజొన్న పంటలో వచ్చే ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదలు తడిచే విధంగా పిచికారీ చేయాలని, బ్యాక్టీరియల్ కుళ్ళు తెగులు నివారణకు బ్లీచింగ్ పౌడర్ 4-5 కేజీలు ఎకరానికి సాళ్లలో వేసుకోవాలని తెలిపారు. అదే విధంగా మండల పరిధిలోని ఫర్టిలైజర్ డీలర్స్‌తో సమావేశం నిర్వహించి వారికి నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏఈఓ ఆరతి రైతులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న

బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే హన్మంత్ షిండే
- సభా వేదిక ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి
- కలెక్టర్ జితేష్ వి పాటిల్
- మంత్రి కేటీఆర్ సభా ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాట్లు చేస్తున్న సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్లం, నిజాంసాగర్ మండలాలలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఈనెల 13న ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభలో పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, రాష్ట్ర పురోగమన అభివృద్ధిపై చర్చించనున్నారని అందుకుగాను మండలాల నలుమూలల ప్రజలతోపాటు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులను తరలించాలని పార్టీ ప్రజా ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్, విజయ్, జగదీష్, నర్సాగౌడ్, కరీం, నవీన్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఇంజనీర్లు పాల్గొన్నారు.

సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్..

పిట్లం-నిజాంసాగర్ మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించేందుకు ఈనెల 13న రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభా వేదిక ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ చంద్రమోహన్, తహసీల్దార్ మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్ సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే షిండే

ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలో గురువారం రాత్రి నిర్వహించిన రథోత్సవం ఘనంగా జరిగింది. 92 సంవత్సరాలుగా ఈ రథోత్సవాన్ని నిర్వహిస్తున్నారు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా వెంకటేశ్వర ఆలయం నుండి జాతర మైదానం వరకు భారీ జనం మధ్యలో ఊరేగింపుగా రథోత్సవాన్ని కొనసాగించారు. అర్ధరాత్రి రెండు గంటల 19 నిమిషాలకు బయలుదేరిన రథోత్సవం 5:30కి తిరిగి ఆలయానికి చేరుకుంది



వేల్పూర్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-వేల్పూర్ (ఆర్మూర్)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఆయా తరగతులకు పాఠాలు బోధించారు. చాలామంది విద్యార్థులు వారి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని పాఠాలను బోధించారు. పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించి వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పీఆర్‌టీయూ వేల్పూర్ మండల అధ్యక్షులు గంట అశోక్, ఉపాధ్యాయులు ప్రభాకర్, దేవానందం, లింబగిరి, శైలజ, మేరి, కైలాష్‌పతి, మనోహర్, రవి, రమణ, పవన్, రవి కుమార్, శ్రావణ శ్రీ, మమత, తదితరులు పాల్గొన్నారు.

సమాన హక్కుల కోసం స్త్రీలు ముందుకు నడవాలి

- ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి డాక్టర్ అమృతలత
- పెన్షనర్ల సమ్మేళనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమాన హక్కులకోసం స్త్రీలు ముందుకు నడవాలని, స్త్రీలకు సమానంగా అన్ని హక్కులు ఉండాలని, లింగ సమానత్వం కోసం పాటుపడాలని ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి డాక్టర్ అమృతలత అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యూ అంబేద్కర్ భవనంలో జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన పెన్షనర్ల కుటుంబ సమ్మేళనానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్త్రీలు విద్యా, ఆర్థిక రాజకీయాల్లో రాణించేందుకు పురుషులు కూడా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమాజంలో సగభాగమని మాటల వరకే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యే విధంగా చూడాలని, స్త్రీలు అన్ని అడ్డంకులను అధిగమించి ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ లింగాల అరుణ మాట్లాడుతూ.. ఫ్యామిలీ పెన్షనర్లు, మహిళా పెన్షనర్లు, ఎన్నో ఇబ్బందులు, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆర్థిక రాజకీయ రంగాల్లో, నిర్ణయాధికారాల్లో భాగస్వాములు చేసినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా మరొక అతిథి డాక్టర్ భారతి మాట్లాడుతూ.. నేత్రదానంతో పాటుగా అవయవ దానాలు ముఖ్యమని, ప్రతి మనిషి బతికున్నప్పుడు ఎంత విలువ ఉంటుందో చనిపోయిన తర్వాత కూడా అంతే విలువ ఉంటుందనే విషయాన్ని అందరూ గుర్తించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో కృషిచేసిన మహిళా రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం చేశారు. ఇటీవల గవర్నర్‌తో సన్మానం పొందిన గుర్రాల సరోజనమ్మతో పాటుగా నిర్మల, మేరీ, సుగుణ బాయి, డాక్టర్ కాట్రగడ్డ భారతి, డాక్టర్ అమృతలత, డాక్టర్ లింగాల అరుణ తదితరులకు ఘనంగా మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, కోశాధికారి ఈవీఎల్ నారాయణ, సుదర్శన్ రాజ్, ముత్తారం నరసింహ స్వామి, ప్రసాద్ రావు, భోజరావు శిల్ప లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన రిటైర్డ్ మహిళా ఉద్యోగులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ముప్కాల్

సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం ఆవరణలో పార్టీ కార్యకర్తలతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండల కేంద్రంతోపాటు మండలంలోని కొత్తపల్లి, వెంచిర్యాల, వేంపల్లి, నాగంపేట్ గ్రామాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పెంటు గంగాధర్, పార్టీ మండల కార్యదర్శి ఉమ శంకర్, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, ఆయా గ్రామాల సర్పంచులు మట్ట సందీప్, జక్క మల్లు బాయి గంగాధర్, మారెల్లి విష్ణు, కెయం. రెడ్డి, వేంపల్లి సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి, బ్రమ్మదండి లింగం, నిమ్మల నర్సయ్య, మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌కు సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ పోలీసు స్టేషన్‌ల్లో మహిళ కానిస్టేబులుగా విధులు నిర్వహిస్తున్న రమాదేవిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిన్న వెంగయ్య మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన చదువులు చదివి పలు రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకొని పదవులను చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిన్న వెంగయ్య, ఏఎస్సై గంగారాం, లయన్స్ క్లబ్ సభ్యులు జక్కుల రాము, ముస్కు రాజేశ్వర్, శంకర్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్‌ను సన్మానించిన లయన్స్‌క్లబ్ బృందం

న్యాయవాదిపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం

వైయస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలో యువ న్యాయవాదిపై పోలీసుల దాడిని నిరసిస్తూ , నిజమాబాద్ జిల్లా కోర్ట్ ఎదుట న్యాయవాదులు శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ.. న్యాయ వ్యవస్థను కాపాడే న్యాయవాదులకే ఈ ప్రభుత్వంలో రక్షణ లేకుంటే ఇంకా ఎవరికి రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కావద్దని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా ఎస్ టి విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్ , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అంకార్ గణేష్ , బీసీ విభాగం నగర అధ్యక్షులు కారంపూరి రవి కుమార్ , సీనియర్ నాయకులు సన్నిథ్ గౌడ్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనారోగ్యంతో మృతి

- రాంపూర్‌లో విషాద ఛాయలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్ పల్లి మండలంలోని రాంపూర్ డి సర్పంచ్‌గా, సహకార సొసైటీ చైర్మన్‌గా, డిచ్ పల్లి మొట్టమొదటి ఎంపిపిగా, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పలు బాధ్యతలు చేపట్టిన ఎన్ రామకృష్టారెడ్డి(75) అనారోగ్యంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. కూతుర్లు అమెరికా లో ఉండటంతో ఆదివారం ఆయన అంత్యక్రియలు నిజామాబాద్‌లోని ద్వారక నగర్ లోని సర్వజనిక్ శ్మశాన వాటికలో నిర్వహించా నున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 28నవంబర్1948లో రాంపూం లో జన్మించారు. గ్రామ సర్పంచ్ గా 1970 నుండి1987 వరకు 17 ఏళ్ళ పాటు పనిచేశారు. రాంపూర్ సహకార సొసైటీ చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్ గా 1982 నుండి 1985 వరకు, డిచ్ పల్లి ఎంపిపి గా 1987 నుండి 1992 వరకు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 1992 నుండి1994 వరకు, వివిధ పదవులను అలంకరించారు. జిల్లా కేంద్రంలో కపిల హొటల్‌ను స్థాపించుకుని దానికి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. రాంకృష్ణ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉండి పలువురి మన్ననలు పొందారు. రాంపూర్ (డి) లో తమకున్న అరుఎకరాల భూమిలో పాఠశాల కు 3 ఎకరాలు, సబ్ స్టేషన్ నిర్మాణం కు 3 ఎకారల భూమిని అందజేసి గ్రామంపై ఉన్న మమకారం చాటుకున్నారు. పుట్టిన గ్రామానికి అభివృద్ధి చేయడానికి ఎనలేని కృషి చేశారని గ్రామస్తులు తెలిపారు. రాంకృష్ణరెడ్డి తండ్రి నర్సారెడ్డి కరణం పటేల్‌గా ఉన్నారు. రాంకృష్ణరెడ్డికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రామకృష్ణ రెడ్డి నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో నిజామాబాదు బస్ స్టాండ్ కు సమీపంలో జీపులో వెళ్తుండగా ఒకసారి నక్సల్స్ కాల్పులు జరపగా అయన త్రుటిలో రామకృష్ణ రెడ్డి తప్పించుకున్నారు. రామకృష్టారెడ్డి మృతి పట్ల ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, సర్పంచ్ పాపాయి తిరుపతి, మాజీ సర్పంచ్ గండ్ల లక్ష్మి నారాయణ, ఎంపిటిసి సూజత రవి,సోసైటి చైర్మన్ తరచంద్ నాయక్, తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ తోపాటు అయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అయినా మృతి గ్రామానికి తిరని లోటని పలువురు



పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

డీఎల్‌పీఓ నాగరాజ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిజామాబాద్ డివిజన్ డిఎల్‌పాఓ నాగరాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కమలాపుర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మన ఊరు-మనబడి పనులను సర్పంచ్ గోపు నద్పన్నతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ నాగరాజ్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా 18లక్షల 30వేల రూపాయలతో పాఠశాల లో అదనపు గది, రిపేరింగ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో 6 లక్షలతో ప్రహరీ గోడ, మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందని తెలిపారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. పనులు పూర్తి అయిన వెంటనే ఎంబి రికార్డులు చేసిన తర్వాత డబ్బులు వస్తాయని అన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేసే విధంగా చూడాలని సర్పంచ్, ఎస్ఎంసి చైర్మన్ గణేష్ లకు సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కవిత, కారోబార్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

పదోన్నతులు పొందిన అధ్యాపకులు యూనివర్సిటీకి పేరుతేవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సీఏఎస్ (కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం)లో అసోసియేట్ ప్రొఫెసర్ స్థాయి నుండి ప్రొఫెసర్స్‌గా పదోన్నతులు పొందిన అధ్యాపకులకు వీసీ చాంబర్లో వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్ ఆర్డర్స్‌ను శుక్రవారం అందజేశారు. ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన అధ్యాపకులలో డాక్టర్ అపర్ణ (బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం), కామర్స్ విభాగంలో డాక్టర్ రాంబాబు, మాస్ కమ్యూనికేషన్ విభాగంలో డాక్టర్ గంటా చంద్రశేఖర్, తెలుగు విభాగంలో డాక్టర్ లావణ్య, డాక్టర్ త్రివేణి, డాక్టర్ బాల శ్రీనివాసమూర్తి, తదితరులు ఉన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి నుంచి అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన వారిలో డాక్టర్ సాయిలు (కెమిస్ట్రీ విభాగం), డాక్టర్ సుధాకర్ గౌడ్ (జియో ఇన్ఫర్మెటిక్స్) తదితరులు ఉన్నారు. ఈసీ మెంబర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్సిటీలో పనిచేస్తున్న అర్హత గల అధ్యాపకులకు పదోన్నతులు కల్పించి కొత్త నోటిఫికేషన్లు ఇవ్వాలని కోరారు. అధ్యాపకులు డాక్టర్ ఎండి జమీల్ అహ్మద్ మాట్లాడుతూ 2014 లో నియామకమైన అధ్యాపకులకు పదోన్నతులు ఇవ్వాలని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్త ను కోరారు. సమావేశంలో డీన్ ప్రొఫెసర్ కనకయ్య డాక్టర్ మహేందర్ ప్రిన్సిపాల్ సారంగాపూర్ క్యాంపస్, తదితరులున్నారు.

పారిశుధ్య మహిళ సిబ్బందికి, ఆయాలకు చీరల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ పారిశుధ్య మహిళా సిబ్బందికి, అంగన్వాడి ఆయాలకు సర్పంచ్ చీరలు పంపిణి చేశారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలోసర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చీరలు పంపించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు వీడ్కోలు

హాజరైన ఎంఈఓ ఆంధ్రయ్య


నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఆంధ్రయ్య, సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... పరీక్షల విషయంలో ఆందోళన చెందవద్దని అన్నారు. పరీక్షల్లో పాటించవలసిన జాగ్రత్తలు,మెలకువలను గురించి తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునీరోద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ భాషిత జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని శ్రీ భాషిత జూనియర్ కళాశాలలో శుక్రవారం వీడ్కోలు పార్టీ హంగామా సాగింది. ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు వివేకానందుని ఆదర్శంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులకు, పుట్టి పెరిగిన ఊరికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఉన్నత ఆశయాలు అంటేనే పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో, నృత్యాలతో హంగామా చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు సుంకెట రవి, సంజీవ్, వేణుగోపాల్, సంతోష్, లెక్చరర్లు హన్మండ్లు, సాయన్న, సుమన్, గజనంద్, తిరుపతి రాజేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజశేఖర్

పాఠశాల చదువు సంస్కారాలను నేర్పిస్తుంది

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

చదువు జ్ఞానాన్ని పెంచితే సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు సంస్కారాన్ని పెంచుతాయని, చదువు సంస్కారాలు పాఠశాల ద్వారా విద్యార్థికి అందుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్వి దుర్గాప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ గూపన్పల్లి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా కీర్తితో పాటు ధైర్యం, విశ్వాసాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలల సభ ద్వారా పిల్లలకు కళలను ప్రదర్శించే అవకాశాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి ఫలితాలను పోస్టర్లు, కరపత్రాల ద్వారా విరివిగా ప్రచారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ.. గత పదేళ్ళుగా పదవ తరగతిలో 100శాతం ఫలితాలు సాధిస్తున్న తమ పాఠశాల భవిష్యత్తులో అదేవిధంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చిటికెల శ్రీనివాస్‌రెడ్డి, చిటికెల సంతోష్ రెడ్డి, సంగరాజు, నిశిత కళాశాల ప్రిన్సిపల్ జయంత్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, రాజారెడ్డి, మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు పోటాపోటీ ప్రదర్శనలతో అలరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మహిళ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం ప్రాథమిక పాఠశాల పచ్చాల నడుకుడలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకం నరేష్ మాట్లాడుతూ సంఘసంస్కర్త మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గణేష్, రవీందర్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లింబగిరి స్వామి, మహిళా ఉపాధ్యాయులు రాధ, రాజేశ్వరి, కృష్ణవేణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

27, 28న జాతీయ సదస్సు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

'జాతీయ విద్యా విధానం 2020 అవకాశాలు - సవాళ్లు' అనే అంశంపై ఈ నెల 27, 28 తేదీల్లో తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని సారంగపూర్‌లోని బీఈ డీ కాలేజీలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్.ఎ. మహేందర్ తెలిపారు. సదస్సుకు సంబంధించి తెలంగాణ యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ గుప్తా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ విద్యా వర్ధిని, అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజలయలక్ష్మి, సారంగాపూర్ బీఈడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. మహేందర్, అధ్యాపకులతో కలిసి వైస్ ఛాన్సలర్ ఛాంబర్ లో బ్రోచర్‌ను శుక్రవారం విడుదల చేశారు.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య వక్తలు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యూనివర్సిటీల ప్రొఫెసర్లు, ఇతర బిఈడి కళాశాలలకు చెందిన లెక్చరర్లు, పరిశోధక విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ బీఈడి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఏ. మహేందర్ తెలిపారు.

మోడల్ పాఠశాల, కళాశాలలో ఫేర్వెల్ పార్టీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి పరిధిలోని మోడల్ పాఠశాల, కళాశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ చేసినట్టు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాడల్ పాఠశాలలో చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ ఇచ్చారన్నారు. దానిలో భాగంగానే విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని తీయడానికి ఒక మంచి అవకాశం అని ఆయన తెలిపారు. విద్యార్థులు డ్యాన్స్‌లతో అదరగొట్టారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

ఆల్ ఫోర్స్ నరేంద్ర స్కూల్‌లో 37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులును రాష్ట్ర హ్యాండ్ బాల్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ వితరణ చేశారు. కార్యక్రమంలో హ్యాండ్ బాల్ కమిటీ చైర్మన్ గంగ మోహన్ చక్రు వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, కమిటీ కోకన్వీనర్ రాజేష్, క్రీడాభిమాని అప్పల గణేష్, నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ కోడె శ్రీనివాస్, వివిధ జిల్లాల హ్యాండ్ బాల్ సెక్రెటరీలు, వ్యాయామ ఉపాధ్యాయులు చారి, నరేంద్ర చారి, శ్యామ్, భూపతి, చిన్నయ్య, మధు, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ కార్యాలయంలో కంటి వెలుగు

- సుమారు 80 మందికి కంటి పరీక్షలు
- డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, నిజామాబాద్ యూనియన్ అధ్యక్షులు సుధాకర్

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్/డిచ్‌పల్లి


నిజామాబాద్ జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వికాస్ మీనా, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ ప్రతిమ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుదర్శనం ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులకు, సిబ్బందికి కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించినట్టు డిప్యూటీ రేంజ్ అధికారి, అధ్యక్షులు సుధాకర్ తెలిపారు. ఈ కంటి వెలుగు పరీక్షలలో సుమారు 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ అధికారి వికాస్ మీనా మాట్లాడుతూ.. తమ సిబ్బంది రాత్రి ఉదయం మధ్యాహ్నం సెక్షన్‌ల వారీగా తమ విధులను నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఉత్తర మండలం పద్మారావు, ఫారెస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్:కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సాయి లత మధువర్మ అన్నారు. శుక్రవారం ఆలూర్ మండలంలోని మిర్ధపల్లి గ్రామంలో పీహెచ్సీ సూపర్వైజర్ డాక్టర్ పూజా రెడ్డితో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి కంటి అద్దాలు సైతం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భూదేవి, పి ఎస్ సి వైద్యులు షాదుల్లా, అంజలి, శ్రీలత, సాయి తేజ ,పంచాయితీ కార్యదర్శి రాజు ,సిఏ గిరిజారాణి, వజ్రా లక్ష్మీ, భూమన్న, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగును తండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని బీబీపూర్ తండా సర్పంచ్ లక్ష్మి బాయి తరసింగ్ అన్నారు. శుక్రవారం బీబీపూర్ తండా లో కంటి శిబిరాన్ని సందర్శించి వివరాలను వైద్య శాఖ సూపర్ వైజర్ అక్బర్ అలీని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి బాయి తారసింగ్ మాట్లాడుతూ... 18 సంవత్సరాల పై బడిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి శిబిరానికి రప్పించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు నవత, ఏఎన్ఎం భానుప్రియ, అరుంధతి, డిఇఓ మణి తేజ, పిఎంఓఓ మహేష్, కార్యదర్శి ముంతాజ్ బీ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : కంటిపరీక్ష చేస్తున్న వైద్యులు




డిచ్‌పల్లి: కంటివెలుగును ప్రారంభించిన సర్పంచ్



ఆలూర్‌లో కంటివెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

బాజిరెడ్డి జగన్ మోహన్



నివాళ్లు అర్పిస్తున్న బాజిరెడ్డి జగన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధర్పల్లి జడ్పీటీసీ బాజరెడ్డి జగన్‌మోహన్ అన్నారు. నిజామాబాద్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్ భార్య రజిత అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఆయన వెళ్లి పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చేరగా టీఎస్ ఆర్టీసి చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ముందుగా రెండు లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు చేయించినట్టు తెలిపారు. అనంతరం మరో 5 లక్షలు మంజూరు చేశారన్నారు. చికిత్స పొందినా రజిత ఆరోగ్యం క్షీణించడంతో మృతిచెందిందన్నారు. ఆస్పత్రిలో రెండు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉండగా విషయం తెలుసుకున్న ఆర్టీసీ చైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఒక్క రూపాయి చెల్లించకుండా మృత దేహన్ని అంబులెన్స్‌లో ఖానాపూర్‌కు తరలించారని తెలిపారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం నియోజకవర్గ కన్వీనర్ దేవేందర్, నుడా డైరెక్టర్ సంతోష్, గుండారం సొసైటీ చైర్మన్ శ్రీధర్, సాలు మోహన్, గంగా నర్సయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మలమ్మకు సన్మానం



నవతెలంగాణ-వర్ని
తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ అసోసియేషన్ నిజామాబాద్ శాఖ వారి ఆధ్వర్యంలో వర్ని మండల నివాసురాలైన మోటూరి నిర్మలకు ప్రముఖ విద్యావేత్త రచయిత అమృత లత, తప్పర్ప రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ చేతుల మీదుగా శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హాస్టల్ అధికారిగా పనిచేస్తూ ఎందరో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారని ప్రశంసించారు. ఉమ్మడి జిల్లాలో భానుమతి, జోగిని దురాచార నిర్మూలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మూఢనమ్మకాలను నిర్మూలించిన మహనీయురాలు నిర్మల అని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌రావు, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-రెంజల్
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు. సుమారు రూ.లక్షా 50 వేల వ్యయంతో ఉపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో ఈ విగ్రహ ప్రతిష్టాపన చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, మాజీ ఎంపీటీసీ వెలమల నరసయ్య, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ మమ్మాయి నాగరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలరాం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్ పెట్టుబడులకు ధాత్రి టౌన్ షిప్

- సువర్ణావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- రూ.10 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు
- ఈ నెల 16,17,18న బహిరంగ వేలం ద్వారా ప్లాట్ల విక్రయాలు
- ప్రీ-బిడ్ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


మాట్లాడుతున్న కలెక్టర్


హాజరైన అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ నగరానికి ఆనుకుని మల్లారం వద్ద ప్రభుత్వపరంగా నెలకొల్పిన ధాత్రి టౌన్ షిప్‌లో ప్లాట్లను కొనుగోలు చేసి భవిష్యత్ పెట్టుబడులకు మార్గం సుగమం చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, సుమారు పది కోట్ల రూపాయల వ్యయంతో డ్రైనేజీలు, నీటి వసతి, విద్యుద్దీకరణ, ప్రహరీ నిర్మాణం, ప్లాంటేషన్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులన్నీ ఏడాది కాలంలోపే పూర్తి చేయిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాత్రి టౌన్ షిప్‌లో ప్లాట్ల విక్రయానికి ఈ నెల 16, 17, 18న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్న నేపథ్యంలో ముందస్తు అవగాహన కల్పించేందుకు వీలుగా శుక్రవారం ఐడీఓసిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో మలివిడత ప్రీ-బిడ్డింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల బాధ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు, ఔత్సాహికులకు ధాత్రి టౌన్ షిప్ ప్రత్యేకతల గురించి కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేశారు. అందుబాటు ధరకే ప్రభుత్వపరంగా బహిరంగ వేలం ద్వారా నివాస స్థలాలు విక్రయించనున్నందున మధ్య తరగతి వారు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. ఎలాంటి టైటిల్ వివాదాలు లేకుండా అన్ని అనుమతులు సులభతరంగా పొందవచ్చని, ప్రశాంతమైన వాతావరణంలో డీటీసీపీ అప్రువుడ్ లేఅవుట్ కలిగిన ధాత్రి టౌన్ షిప్‌లో ఉద్యోగులు, వ్యాపారులు, ఎన్ఆర్ఐలకు సులభ వాయిదాల వెసులుబాటుతో రుణ సదుపాయం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అన్ని సదుపాయాలతో ధాత్రి టౌన్ షిప్ అందమైన మోడల్ టౌన్ షిప్‌గా రూపుదిద్దుకుంటోందని, సువిశాలమైన 60 ఫీట్ల అప్రోచ్ రోడ్డు, 30 నుండి 40 ఫీట్ల విస్తీర్ణంతో కూడిన అంతర్గత రోడ్లు, మిషన్ భగీరథ ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నీటి వసతి, విద్యుత్ సరఫరా, సి.సి డ్రెయిన్లు, ఎస్.టీ.పి నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయిస్తామని భరోసా కల్పించారు. 76 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంతో కూడిన టౌన్ షిప్‌లో ప్రస్తుతం 36.11 ఎకరాల స్థలానికి లేఅవుట్ అనుమతి పొంది, వివిధ సైజులలో మొత్తం 316 ప్లాట్లు అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. తొలి విడతలో 80 ప్లాట్ల అమ్మకాల కోసం గత నవంబర్ 14, 15 తేదీలలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మరో 150 ప్లాట్ల విక్రయాల కోసం రెండవ విడతగా ఈ నెల 16,17,18 తేదీలలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)లో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు తెలిపారు. మొదటి రోజున ఉదయం సెషన్‌లో 25, మధ్యాహ్నం సెషన్‌లో 25 చొప్పున 50 ప్లాట్లకు, ఆ మరుసటి రోజైన 17న 50 ప్లాట్లకు, 18న మిగతా 50 ప్లాట్లకు వేలం పాట నిర్వహించేలా షెడ్యూల్ ఖరారు చేశామన్నారు. తమకు నచ్చిన ప్లాట్‌ను నిర్ణీత తేదీలో జరిగే వేలంలో పాల్గొని దక్కించుకోవచ్చని సూచించారు. తొలి విడత ప్లాట్ల విక్రయాల సమయంలో చదరపు గజం ప్రారంభ ధర రూ.8000 ఉండగా, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ప్రస్తుతం ప్రారంభ ధరను చదరపు గజానికి కేవలం 6000 రూపాయలుగా కుదించినట్టు తెలిపారు. ఈ వెసులుబాటును ప్రజలు తమకు అనుకూలంగా మలచుకోవాలని సూచించారు.

ఈ.ఎం.డి 10వేలు చెల్లించి బహిరంగ వేలంలో ఎవరైనా పాల్గొనవచ్చని, ఒకే ఈ.ఎం.డితో అన్ని ప్లాట్ల వేలంలోనూ పాల్గొనేందుకు అవకాశం (ఏదైనా ప్లాటును దక్కించుకునేంత వరకు) కల్పిస్తున్నామని తెలిపారు. వేలంలో ప్లాట్ రాని వారికి 10వేల రూపాయల ఈ.ఎం.డి వాపస్ చేయబడుతుందని తెలిపారు. రాజీవ్ స్వగృహ పథకంలో ఇదివరకు దరఖాస్తు చేసుకుని మూడు వేల రూపాయల రుసుము చెల్లించిన వారు ఒరిజినల్ ఈ-సేవ రశీదును సమర్పించి వేలంలో పాల్గొనవచ్చని అన్నారు. వేలంలో ప్లాట్ దక్కించుకున్న వారు 90 రోజుల వ్యవధిలో మూడు వాయిదాల్లో మొత్తం రుసుము చెల్లించేలా వెసులుబాటు ఉందని అన్నారు. ప్లాట్ కేటాయించబడిన నాటి నుంచి 7 రోజుల వ్యవధిలో ప్లాట్ విలువలో 33 శాతం, 45 రోజుల వ్యవధిలో రెండవ విడతగా మరో 33 శాతం, మొత్తంగా 90 రోజుల వ్యవధిలో మిగతా మొత్తాన్ని చెల్లించి ప్లాట్‌ను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. ఒకే విడతలో మొత్తం రుసుము చెల్లించేందుకు ముందుకు వచ్చే వారికి ప్లాట్ ధరలో రెండు శాతం రిబేటు వర్తిస్తుందని వివరించారు. ధాత్రి టౌన్ షిప్‌లో మధ్య తరగతి కుటుంబాల వారికి కూడా ప్లాట్ల కొనుగోలుకు అవకాశం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్లాట్లను 178 చదరపు గజాలు, 200, 267, 300 చదరపు గజాలుగా మొత్తం నాలుగు సైజులలో ప్లాట్‌లను రూపొందించామని అన్నారు. పూర్తి పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సొంత ఇంటి కలను సాకారం చేసుకునేందుకు, భవిష్యత్ పెట్టుబడులకు ధాత్రి టౌన్ షిప్ ఎంతో అనువైన ప్రభుత్వ వెంచర్ అయినందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ బంధువులు, సన్నిహితులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టీఎస్ఐఐసి జిల్లా మేనేజర్ దినేష్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల ఉద్యోగులు, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఔత్సాహికులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వృద్ధుడు మృతి

నవతెలంగాణ-పిట్లం
గుండెపోటుతో వృద్ధుడు మృతి చెందన ఘటన చిన్నకొడప్‌గల్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన యామ నారాయణ (60) శుక్రవారం ఉదయం గ్రామంలోని ఓ టీ స్టాల్ వద్ద టీ తాగి ఇంటికి వస్తున్న క్రమంలో ఓ టెంపుల్ వద్ద ఒకేసారి కుప్పకూలాడు. కుటుంబీకులు హుటాహుటిన మండల కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్టు ఆసుపత్రి వైద్యులు శివకుమార్ నిర్ధారించారు.

కోరం లేక సర్వసభ సమావేశం వాయిదా

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్
కామారెడ్డి జెడ్పీ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేసినట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సమావేశానికి సభ్యులు హాజరుకానందున వాయిదా వేసినట్లు కలెక్టర్ చెప్పారు. శిక్షణ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈవో సాయా గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు సమయం లేదా?
సర్వసభ్య సమావేశం వాయిదా వేయడం దారుణమని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సమావేశాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. సమస్యలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న సందర్భంలో అధికార పార్టీ ప్రతినిధుల దగ్గర ప్రజాసమస్యలు పరిష్కరించడానికి సమయం కేటాయించకపోవడం చాలా దారుణం అని అన్నారు.

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/గాంధారి
మండలంలోని లింగారెడ్డిపేట్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు చెప్పారు. ప్రధానోపాధ్యాయులుగా కొండా ప్రశాంత్ మిగతా విద్యార్థులు సహ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, ఉపాధ్యాయురాలు ఉమ దేవి పాల్గొన్నారు.

విజ్ఞాన్ హైస్కూల్‌లో..
గాంధారి : మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించినట్టు ఆ పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ విఠల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్లుగా పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని టీచర్ వృత్తి చాలా గౌరవప్రదమైందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా కె.నిశమైథిలి, కరస్పాండెంట్‌గా షఫీయా, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విఠల్, ఉపాధ్యాయులు సంజీవ్, భీంరెడ్డి, రవి, సచిన్ పాల్గొన్నారు.

బీర్మల్ తండాలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-గాంధారి
మండలంలోని బీర్మల్ తండాలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య అధికారులతో కలిసి సర్పంచ్ గోతి దర్బార్ నాయక్ కంటివెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తండా ప్రజలు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తండాలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారికి ప్రభుత్వం అద్దాలు ఉచితంగా అందచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ సర్పంచ్ గోతి దర్బార్ నాయక్, ఉపసర్పంచ్ సీతారాం నాయక్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లంపిస్కీన్ వ్యాధి ప్రమాదకరం



నవతెలంగాణ-జుక్కల్
లంపిస్కీన్ వ్యాధి సోకితే పశువులకు మరణం సంభవిస్తుందని జుక్కల్ వెటర్నరీ వైద్యుడు పండరినాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలో పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కపిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జొన్న పంటకు పలు తెగుళ్లు

నవతెలంగాణ-పిట్లం
జొన్న పంటకు తేనె బంక కారు తెగులు, పెనుబంక పురుగు ఆశించినట్టు మండల వ్యవసాయాధికారి కిషన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని బుర్నాపూర్ గ్రామ శివారులోని జొన్న పంటను పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు కాంతరెడ్డి, పండరి, సాయిలు, లక్ష్మయ్య, జంగం, పండరి, ఏఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు


నవతెలంగాణ-విలేకరుల బృందం
లింగంపేట్ : మండలంలోని ఆయా పాఠశాలల్లో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో, అలాగే సజ్జన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినీలు పద్మ, కవితను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు దామోదర్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ వాసంతి, ఉపాధ్యాయులు పద్మ, కవిత, బస్సీ, సంగమేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి ఘన సన్మానం..
రెంజల్ : రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ వైద్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కంటి వెలుగు వైద్యాధికారిని కావ్యతో పాటు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ కావ్య, ఆరోగ్య విస్తీర్ణాధికారులు శ్రావణ్ కుమార్, కరిపి రవీందర్, పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్ మాలంబి, ఎంఎల్‌హెచ్‌పీలు లక్ష్మీనారాయణ, ఇమ్రాన్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

కంటి వెలుగును పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్
సదాశివనగర్ మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాపనొల్ల బీరయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాధారి అశోక్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండీ అల్తాఫ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, వార్డు సభ్యుడు పెసరి సాయిలు శుక్రవారం పరిశీలించారు.

వైకుంఠరథం వితరణ



నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని తీర్మాన్‌పల్లి గ్రామంలో కుర్మసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్కంటి బుచ్చయ్య వారి తల్లిదండ్రులు(మర్కంటి లింగవ్వ, ఎల్లయ్య) జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథాన్ని శుక్రవారం వితరణ చేశారు. మానవత్వ దృక్పథంతో ప్రతి ఒక్కరు కూడా ముందుకు వచ్చి మంచి కార్యక్రమాలు చేయాలని సదాశివనగర్ జడ్పీటీసీ నర్సింలు తెలిపారు. సర్పంచులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, విండో అధ్యక్షుడు కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో రాణించాలి


ఎల్లారెడ్డి : ఆత్మీయ వీడ్కోలులో విద్యార్థులు..


దోమకొండలో..

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/దోమకొండ
విద్యార్థులు పట్టుదలతో జీవితంలో రాణించాలని కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సమావేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిల్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు జీవితంలో కీలకమైనదని, సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదవాలన్నారు.

పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆందోళనకు గురికాకుండా ప్రణాళికయుతంగా చదవాలన్నారు. అంతేకాకుండా పదిలో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు జీవితంలో సమిష్టి కృషితో రాణిం చాలన్నారు. అంతకుముందు పలువురు విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్యాలు చేసి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం..
దోమకొండ : మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ వీడ్కోల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లి లియానా మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విద్యను అభ్యసించి, క్రమశిక్షణలో మారుపేరుగా రాణించాలని, 'ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే ఆధారము గురువు' అని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల, సునీత, శ్రీలత, సత్యలక్ష్మి, సునంద, కవిత, ఉమా, ప్రభావతి, రమణ కుమారి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి.. సావిత్రిబాయి పూలే

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వర్ధంతి


నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-వర్ని
భారతదేశం మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి.. సావిత్రిబాయిపూలే అని సీపీఐ(ఎం) వర్ని మండల కోకన్వీనర్ నన్నేసాబ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘవికాస స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు వి.రాజయ్య, సీఐటీయూ నాయకులు సాయిబాబు, సత్యవ్వ, శారద తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-రామారెడ్డి
మండల కేంద్రానికి చెందిన చాత్రబోయిన నరసవ్వ కోతుల దాడిలో గాయపడి గత శనివారం మృతిచెందగా శుక్రవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి నారెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయాన్ని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నారెడ్డి మోహన్ రెడ్డి అందజేశారు. అనంతరం జగదాంబ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం జగదాంబ, సేవాలాల్ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోసానిపేట సర్పంచ్ గిరెడ్డి మహేందర్‌రెడ్డి, నామాల రవి, విట్టల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వాటరింగ్ డే


జుక్కల్ : బస్వాపూర్‌లో వాటరింగ్ డే..

నవతెలంగాణ-జుక్కల్/సదాశివనగర్
మండలంలోని సావర్‌గావ్ గ్రామంలో సర్పంచ్ కిషన్ ఆధ్వర్యంలో జీపీ పాలకవర్గం వాటరింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముఖ్యమైన రహదారి వెంట నాటిన హరితహారం చెట్లకు జీపీ ట్రాక్టర్ ద్వారా నీటిని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. చెట్లకు నీటిని పోసి కాపాడుకుంటే భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం అందిస్తామని, చెట్లుంటే మానవాళికి మనుగడ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, జీపీ పాలకలవర్గం తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో వాటరింగ్ డే..
మండలంలోని బస్వాపూర్ గ్రామంలో వాటరింగ్ డే నిర్వహించామని సర్పంచ్ రవిపటేల్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, జీపీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజివాడిలో వాటరింగ్ డే..
సదాశివనగర్ : మండలంలోని తిమ్మాజివాడి గ్రామంలో వాటరింగ్ డే సందర్భంగా అవెన్యూ ప్లాంటేషన్‌కు సర్పంచ్ పోన్న స్వప్న మొక్కలకు శుక్రవారం నీల్లు పోశారు. కార్యక్రమంలో కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండలాధ్యక్షునిగా మద్ది మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-తాడ్వాయి
బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా మద్ది మహేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాడ్వాయి మండల కేంద్రంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు కొత్త అధ్యక్షుడిని ఎన్నుకున్నట్టు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాడ్వాయి మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింలు, సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, నాయకులు గోపాల్ రావు, పౌరాజు, రాజయ్య, మేకల రాజు, బాల్ కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బస్సును ఢీకొన్న వ్యాన్.. తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-భిక్కనూర్
మండల కేంద్రంలో గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి నిర్మల్ వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సును స్థానిక బీటీఎస్ చౌరస్తా వద్ద వెనుక నుంచి డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు డ్రైవర్ మహమ్మద్ భాష స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీసీఎం వ్యాన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ తెలిపారు.

తడి, పొడి విధానంపై అవగాహన

నవతెలంగాణ-గాంధారి
మండలంలోని ముద్దెలి గ్రామంలో పద్మపానీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వరి పంటలో తడి పొడిపై శుక్రవారం కల్పించారు. సంస్థ మండల సమన్వయకర్త పట్లోల్ల కృష్ణమూర్తి, క్లస్టర్ కో ఆర్డినేటర్ సంతోష్, సంస్థ మండల ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గాంధారి
రైతు సమస్యలు పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గాంధారి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సాయిబాబ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతాంగల్ కిషన్ రావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బక్కోల్ల కిష్టయ్య, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు కట్రాత్ రవి, మధుసూదన్, మనిక్‌రావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజంపేట్
మండలంలోని ఆర్గొండ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ వనదుర్గా (పెద్దమ్మ) దేవి 20వ వార్షికోత్సవ, దేవి కళ్యాణ మహోత్సవంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల స్వరూప, జడ్పీటీసీ కొండ హనుమాన్లు, ఎంపీటీసీ సాగర్, సీనియర్ నాయకులు నీరడి శంకర్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సోమారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

నవతెలంగాణ-తాడ్వాయి
ఎస్ఆర్‌కే డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని సోమవారం గ్రామంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ క్యాంపును సర్పంచ్ చరణ్‌రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎం.జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఎస్ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రి, మధుసూదన్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయిలు, మురళి, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు విధులను బహిష్కరించిన లాయర్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డిలో కామారెడ్డి, నిజామాబాద్ అడ్వకేట్ జిల్లా బార్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి లాయర్లు శుక్రవారం విధులను బహిష్కరించారు. శుక్రవారం ఉదయం బార్ అసోసియేషన్ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్‌లో లాయర్లపై జరిగిన దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరించినట్టు తెలిపారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

నవతెలంగాణ-భిక్కనూర్
విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారి యెమిమా తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, ఏవైనా ఆరోగ్య సమస్యలు వస్తే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, బీసీ బాలుర వసతి వెల్ఫేర్ అధికారిని సునీత, ఏఎన్ఎం శ్యామల, ఆశావర్కర్ రేణుక, హాస్టల్ విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి
మండలంలోని గిద్ద జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామగ్రిని అడ్లూరు ఎల్లారెడ్డి గ్లోబల్ యూత్ ఆధ్వర్యంలో సీఆర్‌పీ మహమ్మద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమేష్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాణిక్యం, శ్రీనివాస్, పీఈటీ శ్రీనివాస్, కాసిం, గ్రామస్తులు రామ్‌రెడ్డి, ఎంపీపీ, ఎస్ ఎస్ఎంసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులున్నారు.

ఢిల్లీ దీక్షలో ఇందల్‌వాయి నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం చేపట్టిన ఒకరోజు దీక్షలో ఇందల్వాయి ఎంపీపీ భగవత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎంపీటీసిలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ భగవత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ ఎందరో ప్రధానులు ఎన్నికల ముందు మహిళలకు 33 శాతం రజర్వేషన్ కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విషయాన్ని పక్కన పెట్టడం ఈ బీజేపీ ప్రభుత్వానికి పెట్టింది పేరు అన్నారు. ఇచ్చిన హామీ మాట ప్రకారం జర్వేషన్ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ దీక్షలో సంస్థాన్ సిర్నాపల్లి ఎంపీటీసీ కచ్చుకాయల అశ్విని శ్రీనివాస్, లోలం-మల్లాపూర్ ఎంపీటీసీ డీకొండ సరిత సుధీర్, ఆయా మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ నెల 3న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో మంచి ప్రతిభ కనబరిచి 20 మందిని క్రీడాకారులను జిల్లా సబ్ జూనియర్ శిక్షణ శిబిరానికి ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీల్లో పట్టణంలోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు విద్వాన్ ,కార్తీక్, చందు, లక్ష్మణ్, వివేక్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఏ. దుర్గారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో ఆర్మూర్ మామిడిపల్లి ఆల్ ఫోర్స్ నరేంద్ర హై స్కూల్లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పాల్గొనడం జరుగుతుందని. తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, శ్రీధర్, గంగాధర్, చిన్నయ్య, రవి, చెన్నారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, అర్జున్, కళాశాల బృందం విద్యార్థులను అభినందించారు.

శ్రీ చైతన్య, భాషిత పాఠశాలలకు మెమోలు జారీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని రెండు ప్రయివేటు పాటశాలలకు వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మోమోలు జారీచేసినట్టు మండల విద్యాధికారి రాజా గంగారాం శుక్రవారం తెలిపారు. సమయానికి మించి రాత్రి వరకు పిల్లలకు స్టడి అవర్ పేరిట మానసిక క్షోభకు గురి చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీ చైతన్య పాఠశాలకు మెమో జారచేశామన్నారు. పిల్లలను పాఠశాల ఫీజుల విషయంలో పాఠశాల ఆవరణలో నిల్చోబెట్టి పనిష్మెంట్ ఇస్తున్నారన్న ఫిర్యాదు మేరకు శ్రీ భాషిత పాఠశాలకు మెమో ఇచ్చినట్టు పేర్కొన్నారు. వీటిపై వివరణ ఇవ్వాలని కోరారు.

లైసెన్స్ ఉన్న ఏజెంట్లను మాత్రమే సంప్రదించాలి

- సీపీ నాగరాజు
- గల్ఫ్ ఏజెంట్లకు అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్

విదేశాల్లో ఉపాధి పొందటానికి వెళ్లే ప్రజలు, కేంద్ర ప్రభుత్వం నుండి లైసెన్స్ పొందిన ఏజెంట్ల ను మాత్రమే సంప్రదించాలని సీపీ నాగరాజు అన్నారు.నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని గల్ఫ్ ఏజెంట్లు, సబ్ ఏజెంట్లతో అవగాహన కార్యక్రమం పోలీస్ కార్యాలయంలోని ప్రశాంతి నిలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ.. లైసెన్స్ లేని వ్యక్తులు, సబ్ ఏజెంట్లతో సంప్రదింపులు చేయొద్దన్నారు. లైసెన్స్ ఏజెంట్లతో విదేశాలకు పంపే అభ్యర్థులకు ఉద్యోగ వివరాలు, జీతం, పోస్ట్, వర్క్ ప్లేస్, పనిగంటలు, ఇతర సదుపాయాలను తెలపాలన్నారు. రుసుం మొత్తం ఆన్లైన్ ట్రాజెంక్షన్ ద్వారా జరుపుతు పారదర్శకంగా ఉండేటట్లు చూడాలని తెలిపారు. లైసెన్స్ ఏజంట్ల వివరాలను వారి సంబంధిత పోలీస్ స్టేషన్లలో ప్రజలకు తెలిసేటట్లు ఉంచాలన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు తమ ఏరియాలో లైసెన్స్ లేకుండా పని చేసే ఏజెంట్లను గుర్తించి వారిపై చట్టరీత్య తగుచర్యలు తీసుకోవాలన్నారు. టూరిస్టు వీసాలపై పంపే ఏజెంట్లపై పీడి యాక్టు నమోదుచేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విదేశాలకు ఎక్కువగా వెళ్తున్న గ్రామాలను గుర్తించి పోలీస్ కళాబృందంతో గల్ఫ్ ఏజెంట్ల మోసాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. గల్ఫ్ లైసెన్స్ ఏజెంట్లు, లైసెన్స్ లేని ఏజెంట్లపై నిఘా ఏర్పాటు చేసి వారి పూర్తి వివరాలను సేకరించాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ పి. శ్రీశైలం, టాస్క్ ఫోర్స్, సిఐ టి. శ్రీధర్, పాస్‌పోర్టు కార్యలయం ఎస్ఐ ఎన్. సత్యప్రసాద్, నిజామాబాద్, ఆర్మూర్ బోధన్ డివిజన్లలోని సీఐలు, ఎస్ఐలు, గల్ఫ్ ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీ నాగరాజు

బిల్డింగ్‌పై స్నానం చేస్తుండగా కాలుజారి పడి ఒకరు మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్



నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓబాలుడు బిల్డింగ్‌పై స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందినట్లు ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయినాథ్ తెలిపారు. ఎస్సై సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడైన కుండే రాజు (17) వేద పఠనం కోసం తన సొంతూరు సోన్ గ్రామం నిర్మల్ జిల్లా. నిజామాబాద్‌లోని ఆనంద్ నగర్‌లోగల తన అత్తమ్మ ఇంట్లో నాలుగేళ్లనుండి ఉంటున్నాడు. ఈనెల 9న గురువారం రాజు ఇంట్లో ఫస్ట్ ఫ్లోర్లో గల బిల్డింగ్ మీద స్నానం చేయడానికి వెళ్లాడు. స్నానం చేసిన తరువాత ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోయాడు. వెంటనే ప్రథమ చికిత్సకోసం ప్రయివేటు ఆస్పత్రికి తీసుకువెళగా డాక్టర్ చూసి మృతిచెందినట్టు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మెడికల్ ముందు కుప్పకూలి వ్యక్తి మృతి

తలకు తీవ్ర గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్



నగరంలోని చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలోగల హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్బిఐ ఏటిఎం వద్ద ఓ వ్యక్తి మృతి చెందాడు. రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లింబాద్రి వివరాల ప్రకారం.. గాజులపేటకు చెందిన కుకునూరు రవి (32) రోజులాగే ఉదయం బట్టల షాపుకు పనికి వెళ్లాడు. మధ్యాహ్నం 12 గంటలకు ఏటీఎంలో డబ్బులు డ్రా చేసుకొని పక్కనే ఉన్న మెడికల్‌కు మెడిసిన్ కోసం వెళ్లాడు. ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పి ఒక్కసారిగా కుప్పకూలాడు. తలకు తీవ్ర గాయం అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తికి హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడ్‌పల్లి గ్రామ పంచాయతీ లోని గాంధీ నగర్ వద్ద గురువారం రాత్రి 11 గంటల సమయంలో వాహనం ఢీకొన్ని ఓవ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ కచ్చుకాయల గణేష్ వివరాల ప్రకారం..

డిచ్‌పల్లి నుండి నిజామాబాద్ మెయిన్ రోడ్ వద్ద నిజామాబాద్ వైపు నుండి నడుచుకుంటూ వస్తున్న గుర్తుతెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఘటనలో తలకు, ఇతర చోట్ల తగిలిన గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని ఆచూకీ లభించలేదని, మృతుని సంబంధీకులు ఎవరైనా ఉంటే డిచ్ పల్లి పోలిస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ కచ్చుకాయల గణేష్ తెలిపారు.

మైనారిటీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ మైనారిటీ ఆర్మూర్ బాలుర కళాశాల విద్యార్థులు హెచ్‌సీఎల్ కంపెనీ క్యాంపస్ డ్రైవ్‌లో శుక్రవారం పాల్గొన్నారు. 11 మంది విద్యార్థులు నాగారం సెంటర్‌లో అంతర్జాతీయ కంపెనీ క్యాంపస్ డ్రైవ్ రాత పరీక్షలో పాల్గొన్నారు. పరీక్ష కోసం ప్రిపరేషన్ అసిస్టెంట్ కెరీర్ కౌన్సెలర్ హస్నాథ్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది. మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్, ఇంగ్లిష్ ఎస్సే రైటింగ్, రీడింగ్ కాంప్రహెన్షన్ అంశాలపై ఈ పరీక్ష నిర్వహించినట్లు బాలుర ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ తెలిపారు. చిన్న వయస్సులోనే సమాచార సాంకేతిక రంగంలో స్థిరపడేందుకు ఇది గొప్ప అవకాశాన్ని ఇస్తుందన్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, ఏసీసీ హస్నాథ్, సిబ్బంది అభినందించారు.

మహిళలకు సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో స్థానిక బర్కత్‌పుర నందు గల రోటరీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రానున్న వారంలో శ్రద్ధానంద్ గంజిలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని, అలాగే బర్కత్ పుర నందు కార్యాలయంలో డైలీ క్లినిక్‌ను కూడా నిర్వహించబోతున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు ఇంజనీర్ సతీష్ షాహ్ తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విశాల్ ఆకుల మాట్లాడుతూ.. నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిర, రోటరీ సభ్యులు బ్లూమింగ్ బర్డ్స్ పాఠశాల సెక్రటరీ ఎం. ప్రసన్నకుమారిని మెమొంటో శాలువాతో సత్కరించామన్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా మాట్లాడుతూ.. ఏదైనా ఆరోగ్య శిబిరాలకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిజామాబాద్ సభ్యులు ఇంగు రాజేశ్వర్, వి. శ్రీనివాసరావు, జుగల్ సోనీ, లైన్స్ క్లబ్, ఆర్సీఎం ప్రతినిధులు ధర్మేందర్ పటేల్, మేహుల్, మైతా పాల్గొన్నారు.

14వ వార్డులో కంటి వెలుగుకు విశేష స్పందన

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న కౌన్సిలర్ ఇంతియాజ్‌హుస్సేన్

పట్టణంలోని 14వ వార్డులో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభ మైంది వార్డు కౌన్సిలర్ ఇంతియాజ్ హుస్సేన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి హయాంలో బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఒకటవ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ ప్రారంభం

నవతెలంగాణ-మాక్లూర్



జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ సిలారి మంజుల సుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో మండలంలో కొత్తగా పది పంచాయతీలు ఏర్పాటు చేశారు. అందులో వల్లభాపూర్ గ్రామంలో రూ.16 లక్షల నిధులతో నూతన భవనాన్ని నిర్మించుకొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యూహారిజోన్స్‌లో గ్రీన్ డే వేడుకలు



నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో శుక్రవారం భోజన విరామం సమయంలో గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తరగతుల వారిగా వారి ప్రదర్శనలను ప్రదర్శించారు. మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్, ఏఎస్సై సురేష్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన గ్రీన్ ఆకుకూరలు, పచ్చని చెట్లు, పంటపొలాలు, పండ్ల ఆకారాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజేశ్వర్, ఏఎస్సై సురేష్, ప్రిన్సిపాల్ చంద్రవిలాష్, కరస్పాండెంట్ రత్నాకర్, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కామర్స్ విభాగంలో ఇద్దరికి డాక్టరేట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలోని కామర్స్ విభాగానికి చెందిన ఎం. సరిత డాక్టరేట్ సాధించారు.' ఇన్వెస్ట్మెంట్ ఆపర్చునిటీస్ అండ్ చాలెంజ్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ స్టడీ" అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంధానికి డాక్టరేట్ పొందారని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కి చెందిన ఎక్సటర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ బదియుద్దీన్ తెలిపారు.

స్రవంతికి డాక్టరేట్ ...

తెలంగాణ యూనివర్సిటీలోని కామర్స్ విభాగానికి చెందిన నాగినేని స్రవంతి డాక్టరేట్‌ను శుక్రవారం సాధించారు." ఇంపాక్ట్ ఆఫ్ టెక్నాలజీ ఆన్ పర్ఫామెన్స్ ఆఫ్ బ్యాంకు -ఏ కాంపరేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్స్ "అనే అంశంపైన సమర్పించిన సిద్ధాంత గ్రంధానికి డాక్టరేట్ పొందారని శ్రీ రామానంద మరాట్వాడ యూనివర్సిటీ, మహారాష్ట్రకి చెందిన ఎక్సటర్నల్ ఎగ్జామినర్ ప్రొఫెసర్ కాందరే తెలిపారు. ఇరువురు కామర్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ యాదగిరి పర్యవేక్షణలో తమ పరిశోధన పూర్తి చేశారు.

చౌట్‌పల్లిలో మహిళా ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహిళా ఉద్యోగులను సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మారు శంకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మహిళా వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ మహిళ పారిశుద్ధ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఆయాలకు, గ్రామపంచాయతీ మహిళ పారిశుధ్య సిబ్బందికి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పంపించిన చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగాజమున, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి నవీన్ గౌడ్, నాయకులు బట్టు అశోక్, గడ్డం రాజేశ్వర్, సాయన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మహిళా ఉద్యోగులను సన్మానించిన సర్పంచ్, నాయకులు

రైతుకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని ఇందల్‌వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు గంగాధర్‌గౌడ్ కుటుంబానికి జనతా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును శుక్రవారం సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్‌రెడ్డి అందజేశారు. సహకార సంఘంలో వ్యవసాయ పంట రుణం తీసుకున్నారు. జనతా ఇన్సూరెన్స్ చేయించడంతో కంపెనీ నుండి మంజూరైన లక్ష రూపాయలను అందజేశారన్నారు. గంగాధర్ గౌడ్ బార్య అనసూయకు లక్ష రూపాయల చెక్కును ఒదజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పాల్త్య మారుతి, డైరెక్టర్లు తాళ్ల రాజు, రాంరెడ్డి, సుధాకర్, గడ్డం గంగారెడ్డి, లోకని గంగారం, అరటి రఘు, నామాల గంగాధర్, ఎడపల్లి ముత్తెన్న, చందర్ నాయక్, కల్వారాల మల్లారెడ్డి, చిలువేరి గంగదాస్, సీఈఓ ఉప్పల్వాయి రతన్, అకౌంటెంట్ మక్కబోయి బాలకిషన్, దేవరి శ్రీకాంత్, మెండే రవి, కేపి రాజు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న సొసైటీ చైర్మన్

సీఈఓను సన్మానించిన పాలకవర్గం

జనవరి 26న జిల్లాలో ఉత్తమ సీఈఓగా ఎంపికై మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న ఇందల్‌వాయి సహకార సంఘం సీఈఓ ఉప్పల్వాయి రతన్‌ను శుక్రవారం పాలకవర్గం సభ్యులు శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రుణాల రికవరీ, రైతులకు సేవలందించడంలో సీఈఓ ఎనలెని కృషి చేశారని చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు అభినందించారు. సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పాలకవర్గం సభ్యులు ఆకాంక్షించారు.



సీఈవోను సన్మానిస్తున్న పాలకవర్గం

మహిళల విద్యాప్రదాత సావిత్రిబాయి

నవతెలంగాణ-కంఠేశ్వర్/సిరికొండ

మహిళల హక్కులు, విద్యకోసం సమాజంలో సరికొత్త చైతన్యాన్ని మేల్కొలిపిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. సామాజిక రుగ్మతలను, మూడాచారాలను రూపు మాపడానికి తన భర్త జ్యోతిరావుపూలే తోడ్పాటుతో సావిత్రి బాయి ఎన లేని కృషి చేశారన్నారు. సమాజంలో అసమానతలు, లింగ వివక్షత లేకుండా అందరిని పారదర్శకతతో చూసే సబ్బండ వర్గాల ప్రగతికి బీజాలు వేసిన పూలే దంపతుల కృషి చిరస్మరణీయమన్నారు.

కంఠేశ్వర్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ఐటిఐ కాలేజిలో సావిత్రి బాయి పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

దేశంలోని మహిళలందరికీ విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే అని ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ అన్నారు. నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కాలనీలోగల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు నల్వాల్ నర్సయ్య, కొండ గంగాధర్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే 18వ శతాబ్దంలోని స్త్రీలకు విద్య హక్కు కావాలని పోరాటం చేశారన్నారు. మొదటి ఉపాధ్యాయురాలిగా పూణేలో మొదటి పాఠశాల నిర్మించారని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్ అవసరమని చెప్పారని, మనుషుల మధ్య వివక్ష ఉండకూడదని పోరాటం చేసిన మహనీయురాని అన్నారు. నేటికీ చట్టసభలో రిజర్వేషన్లు ఇవ్వడం లేదని, స్త్రీలకు విద్య హక్కు అవసరం లేదని మనువాదం బోధిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత గురించి చెబుతూ 33శాతం రిజర్వేషన్‌పై చట్టాన్ని తీసుకురావడం లేదన్నారు.

సిరికొండ: సత్యశోధక్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సావిత్రి బాయి చిత్ర పటానికి పూల మాలవేసి నివాళ్ల అర్పించారు.



కేవీపీఎస్ఆధ్వర్యంలో నివాళ్లు అరిస్తున్న నాయకులు



నివాళ్లు అర్పిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు



సిరికొండలో..

13న హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర

మాజీ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఈ నెల 13న పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండలకేంద్రంలో పర్యటిస్తారని మాజీ చీప్ విప్ ఈరవత్రి అనిల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. దీనికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ చీప్ విప్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ... ఈ నెల 13న హాత్‌సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఏర్గట్ల మండలకేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పర్యటించి మాట్లాడుతారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, దళితులకు మూడెకరాల భూమి, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, దళిత బంధు లాంటి హామీలు నెరవేర్చలేదని అన్నారు. బీజేపీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు పేద ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్నాయని, ఆర్థికంగా వెనుకబాటుతనానికి గురిచేస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు లాంటివి సంక్షేమ కార్యక్రమాలు అమలుపరచామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దేవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, నాయకులు సుంకేట రవి, గడ్డం జీవన్ రెడ్డి,ముస్కు మోహన్ రెడ్డి,బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, రేండ్ల రాజారెడ్డి, శివన్నోళ్ల రాజు, జింక అన్వేష్, దొబ్బల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ విప్ ఈరవత్రి అనిల్